# తులసిమొక్క

తెన్నేటి నారాయణరావు

"గోవిందరావ్!"

"ఎస్. పి. గారు హూంకరించారు.

'సార్' అన్నాడు ఎస్. ఐ. గోవిందరావు.

"నీకు బుద్ధి లేదయ్యా", అన్నారు ఎస్. పి.గారు.

"యస్సర్" అన్నాడు.

"నిన్ను నమ్మిన నాకు అంతకంటే బుద్ధిలేదు"

దానికి యస్సర్ అన్నాడు గోవిందరావు.

"షిట్" ప్రతిదానికి తల ఊపడం కాదయ్యా కాస్త బుద్ధి ఉపయోగించి ఆలోచించవయ్యా? నీకు చెప్పింది యెంత చిన్నపని. అప్రాప్ట్ ఒక జందెపుపోగువాణ్ణి తీసుకు రాలేకపోతే ఎలాగయ్యా!

"ప్రయత్నించాం సార్ కాని ఎవడూ దొరకందే!

నే నేమన్నా బ్రహ్మదాన్ని తీసుకురమ్మన్నానా? అప్రాప్ట్ బ్రాహ్మడు."…. అన్నారు.

"ఇంక యెదురుగుండా ఉంటే ఇలాగే కాల్చుక తింటాడని "నే వెళ్ళి ట్రై చేస్తానుసార్" అన్నాడు.

సరేనన్నట్టుగా తలకాయ ఊపాడు ఎస్. పి.

అక్కణ్ణించి సరాసరి స్టేషనుకొచ్చాడు ఎస్. ఐ. గోవిందరావు. హేటుతిసి. టేబిల్‌మీద పడేసి 203, అన్నాడు. హెడ్ కానిస్టేబులు మురారి సెల్యూట్ చేసి ఎదురుకుండా నిలబడ్డాడు.

"చూడవయ్యా మన ఎస్. పి. మొగుడు ప్రాణం తీసేస్తున్నాడు. బ్రాహ్మడో అని దుంప తెంపుతున్నాడు. పోనీ ఎవణ్ణో ఒకణ్ణి తీసుకెళ్ళి చూపెడితే వాడికి బ్రహ్మ తేజస్సు లేదంటాడు. రేపు వాళ్ళనాన్నగారి తద్దినం మనకింకా కేవలం 24 గం. వ్యవధి ఉంది. ఈలోపల ఎవణ్ణో ఒకణ్ణి పట్టుకురావాలి లేకపోతే మనకి కష్టాలు తప్పవు. అసలు గోహత్య, బ్రహ్మహత్య చేస్తేకాని పోలీసుద్యోగులం కామయ్యా."

"అవునండి" అన్నాడు మురారి.

గయ్యిమన్నాడు ఎస్. ఐ. ఇదొకటి మాత్రం అంటం తెలుసు. నాకు పిచ్చెక్కిస్తున్నారయ్యా. ఇవాళ్టి షెడ్యూలు ఏంటి అని ఎదురుకుండా డ్యూటీ షీట్ తీసేడు. నిన్న బ్రోతల్ హవుస్‌లో అరెస్టు అయిన వాళ్ళందరి మీద చార్జిషీట్లు తయారుచేసి వాళ్ళని కోర్టుకి పంపడం ఒక గంట కూచుని వాళ్ళందరిమీదా చార్జిషీట్లు తయారు చేసాడు.

ఇంతలో మీర్‌కాసిం ఒచ్చాడు. అతను కొత్తగా హైద్రాబాద్ నుంచి ట్రాన్సఫర్ అయివచ్చాడు ఎస్. ఐ.కి సెల్యూట్ చేసి ఎదురుకుండా నిలబడ్డాడు.

ఎస్. ఐ. తలెత్తి కాసింని చూసి "అలా తాటి చెట్టులా నిలబడక పోతె మనందరి మొహానా కాస్త కాఫీ తగ లెయ్యమని అహోటలు వాడికి కబురు చెయ్యకూడదూ!" అన్నాడు.

కాసింకి కాఫీ అనే మాట బుర్రకెక్కి హోటలుకి పరిగెత్తేడు.

203 అన్నాడు ఎస్. ఐ.

'సర్' అంటూ వచ్చాడు.

ఇదిగోనయ్యా అందరి మీదా చార్జిషీట్లు రాసేసేను. కాఫీ లొచ్చేయి. కాఫీ తాగి కొంచెం చల్లబడ్డాడు ఎస్. ఐ.

ఇంతలోపల పోలీసులు. రాత్రి అరెస్టయిన దగాపడ్డ చెల్లెళ్ళని వేను ఎక్కిస్తున్నారు. ఇంకో ఇద్దరు పి. సిలు వచ్చి ఎస్. ఐ. గార్కి సాల్యూట్ చేసి వెళ్ళిపోయారు. ఇంకేమి పనిలేదు కనుక ఎస్. ఐ. గారు వెళ్ళి పోయారు. మురారి కాసిమ్ మిగిలారు స్టేషన్లో. వేను బయల్దేరే ముందు కాసిమ్ కూడా వస్తానని చెప్పి డ్రయివరు పక్కన కూచున్నాడు. మురారి బల్ల మీద కూలబడ్డాడు. నిస్త్రాణగా. ఇందాకా ఎస్. ఐ. గారు అన్నమాట చెవుల్లో గింగురు మంటోంది. గోహత్య, బ్రహ్మహత్య చేస్తే కాని పోలీసు అవడని. ముమ్మాటికి నిజం అనుకున్నాడు. వేను పోలీసుల తరతరాల పాపాల్ని పరిహసిస్తున్నట్టు చప్పుడు చేసుకుంటూ తిరుగుతోంది. ఒళ్ళు మండి మురారి తన అక్కసునంతా దాని మీద తీర్చుకున్నాడు. బ్రాహ్మణ్ణి తీసుకురావడం తన నెత్తి మీద పెట్టాడు. ఎలాగా అనేది బొత్తిగా అర్థం కావడం లేదు గుళ్ళ దగ్గిర బ్రాహ్మల్ని తీసుకురావద్దని ఎస్. పి. గారు స్పష్టంగా చెప్పారు. దానిక్కారణం రాత్రి జరిగిన తిరణాల.

వ్యభిచారాన్ని చట్టబద్ధం చెయ్యమని ఎంతమంది మొత్తుకుంటున్నా ప్రభుత్వం పట్టించుకోదు. అంక్షలు పెట్టినంత మాత్రాన జరిగేది ఆగదు. ఇది పోలీసులకి ఒక విధంగా ప్రాణసంకటంగా పరిణమించింది. రాత్రిళ్ళు కొంపల మీద పడి వాళ్ళందర్ని పట్టుకు రావడం . వాళ్ళంతా ఫైను కట్టి మళ్ళీ మూమూలుగా బజార్న పడ్డం దీనివల్ల రాత్రిళ్ళు నిద్దర్లు లేక ప్రాణం విసిగి పోతోంది. అందరికి ఒక విధంగా దీన్నాపాలని చూడ్డం చిల్లు కుండలో నీళ్ళు పొయ్యడం లాంటిదని గోవిందరావు దగ్గర నుంచి ప్రధాని దాకా అందరికి తెల్సు అయినా ఏం పట్టించుకోరు అదంతే.

ఇక విషయానికొస్తే రాత్రి రైడింగ్‌లో పినాక పాణి శాస్త్రి గారు (పి. పా. శా.) గారు తమ కామ పిపాస తీర్చుకోటానికి కంపెనీ కొచ్చి, అందరు దొరికినట్లే దొరికి పోయారు. వారు ఆహితాగ్నులని, నిత్య పూజా దురంధరులనీ, సద్బ్రాహ్మలని డి. ఎస్. పి. గార్కి అపరిమితమైన నమ్మకం, మొక్క వోని విశ్వాసం వూను. పి. పా. శా. గారి దగ్గిర ఇటువంటి అడుగు మాడిన బుద్ధి ఉంటుందని ఎవరూ ఊహించలేదు. శాస్త్రిగారు సరాసరి ఎస్. పి. గారి ముందుకి తీసుకు రాబడ్డారు. గోవిందరావు విషయం చాలా ఉత్సాహంగా విశదీకరించాడు.

ఎస్. పి. గారి కులాభిమానం మీద దెబ్బకొట్టాననిబొల్డు గర్వపడి పోయాడు. అద్దదె ఇప్పుడు కొంప ముంచింది అవూళ్ళో ఉన్న బ్రాహ్మల్లో మంత్రం బాగా చెప్పగల వారు పి పా. శా. గారు ఒక్కరే మరి. అటువంటి ఆయన ఇలా వ్యభిచరిస్తూ పట్టుబడ్డారు. అటువంటి వాడి చేత తద్దినం పెట్టిస్తే పితృ దేవతలు ప్రేతాత్మలై ఇంట్లో కధాకళి చేస్తారేమోనని ఎస్. పి. గార్కి మధన పట్టుకుంది. ఆయనప్పుడే నిర్ణయించుకున్నారు ఇక ఈ ఊళ్ళో ఎవడ్ని అందులో బ్రాహ్మల్ని నమ్మకూడదని.

మురారికి వలవలా ఎడవాలనిపిస్తోంది. జరిగింది తన ప్రాణం మీదకి ఇలావచ్చి పడ్డందుకు. ఈ డిపార్టుమెంటులో చేరడం కన్నా తట్టలు మోసే పని బెస్ట్. వచ్చిన బాధేమిటంటే పని ఒకడి నెత్తిమీద నుండి మరొడి నెత్తి మీదకి బదలాయించ పడుతుంది. అది ఐ. జి. దగ్గర నుంచి బయలుదేరి దిగి దిగి కానిస్టేబుల్ నెత్తి మీదకి ఎసతుంది. డిపార్టుమెంట్ పనులే కాక ఆఫీసర్ల పర్సనల్ పన్లు మొత్తం వీధి చెత్తంతా మున్సిపాలిటీ బండెక్కినట్టు తన లాంటి వాళ్ల నెత్తిమీద పడుతూ ఉంటయ్. ఇప్పుడు మంత్రం తెలిసిన వాళ్ళని, మంచి బ్రాహ్మల్ని వెతికి పట్టుకోవాలి. వాళ్ళు ఈ ఊరువాళ్ళు కాకూడదు. మీర్‌కాసిం సిగరట్ కాల్చుకుంటూ వచ్చిన వాడల్లా మురార్ని చూసి సిగరెట్ పారేసి సెల్యూట్ కొట్టాడు. దాన్ని స్వీకరించి మురారి కాసింని ఎర్రగా చూసాడు అది చూసి కాసిం "ఇంట్కిబోయి భోంచేసి వస్తున్నా సాబ్" అన్నాడు సంజాయిషీగా. ఇంకా కోపంగా చూసాడు మురారి.

కాసిం కాస్త ఖంగారు పడ్డాడు. ఈ దేశంలో భోంచెయ్యడం కూడా తప్పే! ఏమో ఈ సబార్డినేషన్ వలయంలో ప్రతిదీ తప్పేనేమో సరే చూద్దాం" మహ అయితే నాలుగు తిడతాడు ఇంకా కోపం ఉంటే సిన్మాహాలు దగ్గిర మేట్నీ డ్యూటీ వేయిస్తాడు అతనావిధంగా ఆలోచిస్తుండగానే లోపల లోపల.

స్టేషన్లోకి ఇద్దరు వ్యక్తులు ప్రవేశించారు. ఇద్దరు కాబోయే రాజకీయ నాయకుల్లా ఉన్నారు. వాళ్ళిద్దర్ని చూసి మురారి.

"ఏరా పిక్‌పాకెట్ నా కొడకల్లారా! సరాసరి స్టేషన్లోకి జొరబడుతున్నారు ఎవుకలు ఇరుస్తాను' అన్నాడు. దొరలు దొంగల్ని తిడతారు. దొంగలు దొరల్ని కొంటారు అందులో పోలీసు దొరల్ని మరి తేలిగ్గా కొనొచ్చు ఈ దేశంలో మురారి చాలా చల్ల

బడ్డాడు. కాసేపటికి దొంగలు దొరలుగా మార్చబడ్డారు.

"ఆ(..... ఉలే ఆశీర్వాదం. ఇయ్యాళేంట్రా పెద్ద గిరాకియా జేబులు మరీ బరువుగా ఉన్నాయి. నా(హోళ్ళారా మీ పని సుకంరా మీకే బాదర బందీ లేదు. హాయిగా కన్నం వేస్తారు. కాపాడ్డానికి మేమున్నాం." అన్నాడు మురారి. కాసిం నిరాకార, నిర్వికార, పరబ్రహ్మ లాగా చూస్తూండి పోయాడు. అతనికి పోలీసు సాంప్రదాయాలు ఇప్పుడిప్పుడే వంట బడుతున్నాయ్. ఆశీర్వాదం అనే దొంగ "తప్పు తప్పు" దొర, మురార్కి ఈ రకంగా విన్న వించాడు. "హెడ్ గారు. ఇయ్యాళ సొమ్ము కోసం శానా కష్టపడ్డావండి. సివరికి ఎట్టా అయితే ఈ సొమ్ము దొరకపుచ్చుకున్నావండి ఆళ్ళిద్దరున్నారండి! ఇద్దరూ బాగా బారుండారు! నాయాల్ని దొరికుంటి మమ్ముల్ని పుడ్‌బాలు ఆడునండి! మాయెనకమాల పరిగెత్తు కొచ్చారండి! మమ్మల్నట్టుకోడం మీవల్లేకాదు! ఇంక ఆళ్ళొల్ల ఏమౌద్దండి.?

అదేదో పెద్ద విట్టయినట్టు మురారి పగలబడి నవ్వాడు. కాసిం నోరు తెరచుకుని చూస్తూండిపోయాడు. మురారి విలాసంగా లేచి టోపీ పెట్టుకుని "కాసిం నువ్వుండవయ్యా భోచేంసావ్‌గా! దొరగారొచ్చాక నీకు డ్యూటీ వేస్తారు. మనమెళ్ళి భోంచేస్తాం" అని బయటికి నడిచాడు. అతని పోలీసు బూట్లు "అవ్వ" "అవ్వ" అంటున్నాయ్. నడిచే స్పీడ్‌బట్టి 'సిగ్గు', 'సిగ్గు' అనికూడా అంటయ్ దొంగగార్లు దొరగార్ని అనుసరించారు. పోలీసు గడియారం ఠంగ్– ఠంగ్‌న పన్నెండు కొట్టింది. అదొక్కటే ఆ డిపార్ట్‌మెంట్లో తన విధి తను సక్రమంగా నిర్వర్తిస్తోంది. కాసిం నెమ్మదిగా కూచుని అలాగే నిద్రకు జోగాడు. అతనికి నిద్దర్లో నాల్గు నిక్కాలు చేసుకున్నట్టు కలొచ్చింది. తన భార్యలు నలుగురూ ఐకమత్యంతో ఉన్నట్టు తనని యమ సుఖపెడుతున్నట్టు కలగంటున్నాడు.

'సార్.... సార్.... సార్.....' అని ఎవరో నిద్రలేపారు. కాసింకి విపరీతమైన కోపమొచ్చింది. తన బంగారవంటి కలను పాడు చేసినందుకు లేచి వాళ్ళని నానా బూతులు ఉర్దూలోను తెలుగులోను కలిపి తిట్టడం మొదలెట్టాడు. తనున్నది పోలీస్టేషనని ముఖ్యంగా చేస్తున్నది పోలీసుద్యోగం అన్న స్పృహ పోయింది. వచ్చిన వాళ్ళకి పాపం వాళ్ళు చేసిన తప్పేమిటో ఎంతమాత్రం అర్థం కావటంలేదు. కాసిం కేకలకి బయటున్న సెంట్రీ లిద్దరు పరిగెట్టుకొచ్చారు.


సెంట్రీల్ని చూడగానే మరి రౌద్రంగా "ఈ సువ్వర్ నా కొడుకుల్ని ముంగల బొక్కలొ తొయ్యండ్రి అన్నాడు. సెంట్రీలు వాళ్ళు చెపుతున్నది యేమాత్రం పట్టించుకోకుండా సెల్‌లోకితోసి చేతులు దులుపుకున్నారు. "నిరంజనం పోలీసుస్టేషన్ లోపలికి వెళ్ళడం పులిగుహలోకి వెళ్ళడం లాంటిదయ్యా అంటే విన్నావుగాదయ్యా." అన్నాడు శాస్త్రి పాపం నిరంజనానికి కళ్ళవెంబడి నీళ్ళొకటే తక్కువ.

సాయింకాలం నాలుగయ్యింది. నిరంజనం, శాస్త్రి, మధ్యాహ్నం భోంచెయ్యలేదు. అక్కడకి భోం చేద్దాం అని మరి మరీ చెప్పాడు శాస్త్రి. అయినా నిరంజనం వినలేదు. ముందు కంప్లైయింటు ఇద్దామన్నాడు. పోలీస్టేషన్లోకి వచ్చారు. అప్పణ్ణించి వాళ్ళకి అర్ధాష్టమ శని ప్రారంభం అయ్యింది. ఎస్. ఐ. స్టేషన్లోకి తమ మోటారుసైకిల్‌మీద ధీమాగా, దర్జాగా, దర్పంగా ప్రవేశించారు. బండిమీంచి దిగి దగ్గరున్న కాసింని పిలిచి బండికి స్టాండు వెయ్యమన్నాడు. కాసిం తన బానిస బాధ్యతని తు.చా. తప్పకుండా పూర్తి చేసాడు.

అతన్ని మామూలు మనిషి పాపం అనుకున్నాడు. అంతలోనే పోలీసు నిద్దర్లేచి "ఏంబే మస్తు బుద్దొచ్చినాది" అన్నాడు. వాళ్ళిద్దరూ అతనివంక అసహ్యంగా చూసారు. పోలీసుల్ని ఎవరైనా అసహ్యించుకుంటే అస్సలు భరించరు "ఏంద్రా మిర్రి చూస్తుండర్ సంపుతరా ఏం" అని గదిమాడు.

మురారి శుభ్రంగాతిని నిద్రపోయి వచ్చాడు. కాసింని సెల్ దగ్గర చూసి తనూ దగ్గరకొచ్చాడు సైకిల్‌స్టాండ్‌వేసి,

"ఏం కాసిమ్ దొమ్మరిదానో్త మొహబ్బత్తా...."
అంటూ నోరు తెరిచాడు. సెల్‌లో వున్న శాస్త్రిని, నిరంజనాన్ని చూసి అవాక్కయిపోయాడు. అతనికి




ఎస్. ఐ. గారు లోపలికి వెళ్ళేంత వరకూ చూసి జేబులోంచి సిగరెట్ పెట్టి తీసాడు. అగ్గిపెట్టి అయిపోయింది. తిట్టుకుంటూ సెల్‌దగ్గర కొచ్చి "రే( బద్మాష్, లోగ్‌జర అగ్గిపెట్టి ఇవ్వండి బే!" అన్నాడు. లోపలున్న ఒక చిరుగులగుడ్డల పిల్ల అగ్గిపెట్టి ఇచ్చింది. ఆ పిల్ల ఒంటిమీద నుంచి వచ్చే దుర్గంధం. శాస్త్రిగారి ముక్కు పుటాల్ని అదరకొట్టింది. ఉండబట్టలేక "శివ... శివా...." అనుకున్నాడు.

కాసిం అప్పుడు వాళ్ళిద్దర్ని చూసాడు. అతనికి లీలగా అంతా గుర్తుకొచ్చింది. తనే వాళ్ళిద్దరి ఈ స్థితికి కారణం అని అర్థం అయింది. కొంచెంసేపు గట్టిగా ఈల వెయ్యాలన్నంత ఆనందంగా ఉంది. వాళ్ళిద్దరు బ్రాహ్మలు, పిలకలున్నాయి. మెళ్ళో ఝంధ్యాలున్నయ్, నోట్లో మంత్రాలు తప్పకుండా ఉంటాయి. "మురారి మొత్తానికి నక్కని తొక్కావురా! నాకొడకా" అనుకున్నాడు మనసులో.

కాసిం తప్పుకోమన్నాడు. కాసిం వినమ్రంగా తప్పుకున్నాడు ఎవరయ్యా మీరు చూస్తే బ్రాహ్మల్లా ఉన్నారు ఈ దొమ్మరిదానో్త దొరికారా ఛీ.... ఛీ.... నాశన మయిపోయిందయ్యా దర్మం" వాళ్ళిద్దరూ నోరుతెరుచుకున్నారు. పోలీసుల ఆరోపణ చాతుర్యాన్ని చూసి. వాళ్ళ మనసులు

**SREE JAYENDRA SARASWATHI WOMEN'S DEGREE COLLEGE**

Ashok Nagar, KURNOOL

G. O. M. S. 398/86

Affiliated to S.V. University

**1986-87** సం॥ లో ఈ దిగువ కోర్సులో అడ్మిషన్లు కలవు. పల్లె ప్రాంతములలో ఉండి ఉన్నత విద్య అభ్యసించకోరు ఆడపిల్లలకు సదవకాశము. రాయలసీమలో **Hostel** వసతులతో ఉన్న ఏకైక గురుకుల మహిళా డిగ్రీ కళాశాల.

**B. Sc. :** Maths. Physics, Chemistry,
Botany, Zoology, Chemistry.
Physics, Zoology, Chemistry.

**B. A. :** History, Economics, Ad. Languages,
History, Economics, Politics.

**B.Com.:** Accountancy, Costing, M. Law., etc.

English & Telugu Mediums
Hostel లేని Regular Students
Eng. & Medical Coaching

[illegible]

**PRINCIPAL**


# తులసి మొక్క

ఒక్కసారి భగ్గుమన్నయ్ క్రోధంతో.

ఈ లోపల మురారి లోపలకెళ్ళి గోవిందరావుకి సాల్యూట్ కొట్టి "సార్ పట్టేశాను పట్టేసాన్' ఎస్. ఐ. ఆపకపోతే మర్నాడు తెల్లవారిందాకా అలా పలవరిస్తూండేవాడే! ఎస్. ఐ. విషయం విన్నాడు. వాళ్ళిద్దర్నీ బయటికి తియ్యమన్నారు మురారి వాళ్ళిద్దర్నీ ఎస్ ఐ గారి ముందు నిలబెట్టాడు.

శాస్త్రి నిరంజనం ఇద్దరూ నిర్లిప్తంగా సూన్యంలోకి చూస్తూ నిలబడ్డారు. ఎస్. ఐ. గారు చిద్విలాసంగా సిగరెట్ వెలిగించి ఒకదమ్ము లాగి పొగవూస్తూ "ఏమయ్యా చేసేవి శివపూజలు దూరేది ఏవో... గుడిసెలూ అనట్టు ఇదేం బుద్ధయ్యా మీకు అఁ.... అని గదిమారు. శాస్త్రి మౌనంగా గాయత్రి జపం చేస్తున్నాడు.

నిరంజనం ఉండబట్టలేక నోరు విప్పాడు. "చూడండి ఎస్: ఐ.గారూ మాదివూరుకాదు: రైల్లో బాపట్ల పోతూంటే ఇద్దరు దొంగలు మా శాస్త్రిగారి చేతిసంచి కొట్టేసారు అందులోనే శాస్త్రిగారి ఇల్లమ్మిన బాపతు అరువేలున్నయి ఈ ఊళ్ళో దిగిపోయాము శాస్త్రిగారు వద్దంటున్నా వినకుండా పోలీసులకి రిపోర్టు ఇద్దామని వచ్చి ఇలా ఇరుక్కున్నాం ఏదో సొమ్ముపోయి శనీ బట్టి అంటే ఇదే కాబోలు."

అతని వాగ్ధాటికి ఎస్. ఐ. గారు విస్తుపోయారు. వాళ్ళు చెప్పిందాంట్లో అవగింజంతయినా అబద్ధంలేదని ఆయన పోలీసు మనసు చెపుతోంది అయినా నిజం, న్యాయం, ఇవన్నీ ఆయన ఎస్. ఐ. అయినప్పుడే సమాధి చెయ్యబడ్డాయ్.

'ఇదిగో చూడుబాబు నువ్వు రాజకీయాల్లో చేరితే బాగా పైకొస్తావు. హరికథ ఆపి నే చెప్పేది విను. ఇప్పుడు నేను మి మీద కేసు పెట్టబోడంలేదు. ఇంతకు ముందు ఆ బుద్ధి తక్కువ పని చేసి రెండ్రోజులు మనశ్శాంతి లేకుండా చేసుకున్నాను. కనుక, మీరు చెప్పినట్టు వింటే మిమ్మల్ని ఒదిలేస్తాను" విస్మయంగా చూసాడు నిరంజనం. "అలా ఆశ్చర్యంగా చూడబోకు రేపు ఎస్. పి. గారింట్లో వాళ్ల నాన్నగారి తద్దినం ఆ తద్దినం నిర్విఘ్నంగా జరిగితే సింహాద్రి అప్పన్నకి తలనీలాలు ఇస్తానని మొక్కుకున్నాను. ఆ దేవుడివల్ల మీరొచ్చారు. శాస్త్రి మనసులోనే గాయత్రిదేవికి సాష్టాంగదండ ప్రమాణం చేసాడు.

"మురారి వాళ్ళకి తిండీ తిప్పలూ చూడవయ్యా పాపం" అన్నారు

మురారి వాళ్ళిద్దర్నీ పక్కన హోటలుకి తీసుకుపోయి భోజనం పెట్టించి తీసుకొచ్చాడు. అప్పటికి సమయం ఏడుగంటలయ్యింది. వాళ్ళిద్దరూ మురార్ని బతిమాలారు తమని లాకప్‌లో పెట్టొద్దని "లాకప్ కాక పైస్టార్, ఒటలు రూము గావాసు" నడు. నడు" అని గదమాయించాడు" మురారి.

తెల్లవారింది. రాత్రంతా శాస్త్రికి నిరంజనానికి నిద్రపట్టలేదు. దోమలు, లాకప్‌లో దొమ్మరిదాని పక్కన పడుకోవలసి వచ్చింది. అది మధ్యరాత్రి లేచి సెల్‌లోనే ఉచ్చపోసింది. ఛండాలమైన కంపు రోడ్డు మీద కార్లు, లారీల, చప్పుడు. హాయిగా ఇంట్లో ఫేన్లకింద భార్యల వెచ్చటి కౌగిళ్ళలో నిద్రించవలసిన వాళ్ళు పాపం వాళ్ల ఖర్మ ఇట్లా కాలింది. ఇద్దరికీ కళ్ళు నిప్పుల్లా తయారయాయ్. మురారి వాళ్ళని మొరటుగా నిద్రలేపాడు.

శాస్త్రిగారు "నాయనా నీ పేరేమిటి" అనడిగారు.

"మురారి "ఏం"

"ఊరికినే అడిగాను. కాని మనసులో అనుకున్నాను. "పరమ పవిత్రుడైన హరి పేరెట్టుకుని ఎన్ని ఘాతుకాలు చేస్తున్నార్రా మిమ్మల్ని తగలెయ్య" ఒక దిక్కుమాలిన పళ్లపొడి వాళ్ల మొహాన తగలేసాడు కాసిం.

మొహాలు కడుక్కున్నారు. ఈ లోపల మురారి కాఫీ టిఫెను పట్టు కొచ్చాడు. శాస్త్రి గారు వద్దన్నారు. మురారికి కోపం వచ్చింది.

"ఏం అలకా.....? లేక పోతే! పొగరా? అన్నాడు.

నిరంజనం విసుగ్గా ఇలా చెప్పాడు "అబ్దికం పెట్టించే వాళ్ళు ఏమి తినకూడదు. అందుకని శాస్త్రిగారు వద్దన్నారు కోప్పడకండి".

"అది ముందు చెప్పొచ్చు కదా!" అన్నాడు మురారి. ఎస్. ఐ. గారు వాళ్ళ టిఫెను కిచ్చిన డబ్బులు మిగిలేదే అని అతని బాధ. "సరేదో అవనివ్వండి లోపల పెట్టి ఇరగ పొడుస్తా మిమ్మల్ని" అని వెళ్ళి పోయాడు. కాని అతనికి తెలియదు. అతని పాపాలు ఈ రోజుతో పండినయ్యని. పోలీస్ వేనొచ్చి ఆగింది. ఇద్దర్నీ అందులో ఎక్కమన్నాడు మురారి. శాస్త్రి గార్కి కళ్ళంబడి నీళ్ళొచ్చినయ్. ఆవేదన పట్ట లేక" బాబూ నీకెందుకయ్యా మామీద ఇంత ద్వేషం. వేనులో వద్దు. ఎరుగున్న వాళ్ళు చూస్తే బాగుండదు." అన్నారు.

లేకపోతే ఎస్. పి. కారు గావాలా? నిద్రమొహం నా కొడకల్లారా.... " తిట్టాడు ఇద్దరకి వేను యెక్కక తప్పలేదు అది సరాసరి పోయి ఎస్. పి. బంగళా ముందు ఆగింది. ఇద్దరూ దిగారు ఎస్. పి. గారు ఇద్దర్నీ గౌరవంగా ఇంట్లోకి తీసుకెళ్ళి పోయారు. గోవిందరావు విషయం రాత్రి ఫోన్ చేసి చెప్పాడు ఆయనకి, ఇద్దర్నీ చూస్తే ఆయనకి సంతోషం వేసింది.

"బాబుగారూ! మీదే ఊరు? ఇప్పుడే వస్తున్నారా?" అన్నారు. శాస్త్రిగార్కి కళ్ళంబడి కన్నీళ్ళు జలజలా కారేయ్.

ఎస్. పి. గారి మొహంలో కత్తివాటుకి నెత్తురు చుక్క లేదు. ఆయన కసలు విషయం అర్థం కాలేదు. ఇవ్వాళ వాళ్ళు ఏడవకూడదు. ఎందుకంటే పితృదేవతలు. ఒక్క నిముషం చనిపోయిన వాళ్ళ నాన్న గారు కనపడ్డారు. శాస్త్రి గారి మొహంలో "ఏం జరిగింది ఎందుకు బాధపడుతున్నారు" అని మళ్ళీ రెట్టించారు. నిరంజనం జరిగింది గడగడా

ఇంటర్‌విద్యార్థులారా!

1957 లో స్థాపించిన

రవి కళాశాల

[బ్రాడీపేట, గుంటూరు]

ఎన్నో వేలమంది ఇంజనీర్లను, డాక్టర్లను తయారుచేసి ఆంధ్రుల అభిమానం చూరగొన్న సంస్థ.

ఇపుడు ఇంటర్, Bi.P. M.P. గ్రూపులతో చదివే వారి కోసం

రవి హాస్టల్ ట్యూషన్

ట్యూషన్స్, గైడ్సు అవసరం లేకుండా ఇంటర్ పరీక్షలలోనే గాక ఎంట్రన్సుపరీక్షలలోకూడా నెగ్గటానికి ఎంతో ఉపయోగపడుతుంది.

వివరాలకు రు. 5/-లు పంపండి.

సి. ఏ. ఎన్. ధన్,

డైరక్టర్.


## తులసి మొక్క

చెప్పేసాడు. ముందు వాళ్ళని కూచో మన్నారు ఎస్. పి.

ఎస్. పి. గారి కళ్ళు నిప్పులు కురిసెయ్. తన కింద పని చేసే పోలీసులు, పోలీసులు కారు సాక్షాత్ యమకింకరులు అన్నది అర్థం అయింది. ఫోనెత్తి సర్కిల్‌కి, రింగ్ చేసారు.

ఇదిగో చూడు నేను చెప్పింది జాగ్రత్తగావిను. ముందు మురారిగాడ్ని, కాసింని గోవిందరావుని సస్పెండ్ చెయ్యి కారణం చెప్పాల్సిన పని లేదు" అన్నారు. సి. ఐ. డి. డిపార్ట్ మెంటుక ఫోను చేస "జరిగింది చెప్పి" ఆ స్కౌండ్రల్స్ ఇద్దర్ని, ఇరవయి నాలుగ్గంటల్లో నాముందుంచాలి,! అండర్ స్టాండ్!" అని పెట్టేసి. "బాబుగారూ! నా శాయశక్తులా ప్రయత్నించి మిడబ్బు మికప్ప చెపుతాను. మికు జరిగిన అవమానాన్ని నేను తిసెయ్య లేక పోయినా! నావల్లయింది చేస్తాను" అన్నారు. అంతవరకూ వరండాలో కూచున్నారు శాస్త్రిగారు, నిరంజనం. తలెత్తి చూస్తే విష్ణువర్ధనరావు ఐ. పి. ఎస్. అన్న బోర్డు కనిపించింది.

"సర్వేశ్వరా..... ఇప్పటికి మామిద దయ కలిగిందా స్వామి" అనుకున్నారు శాస్త్రిగారు. ఆ బోర్డు చూసి.

బాబుగారు మిరు మడి బట్టలు ఆరేసుకోండి. బాధపడకండి ఏదో పురాకృత పాపఖర్మఫలం" అన్నారు. నిజమే ననిపించింది ఇద్దరక.

క్రతువు నిర్విఘ్నంగా ముగిసింది శాస్త్రి గారి పాండిత్యం ఎస్. పి. గార్కి నచ్చింది. మంత్రోచ్చారణా, స్పష్టతా, బాగా నచ్చేయ్. ముఖ్యంగా ఎస్. పి. గారి తల్లికి మరి బాగా నచ్చినయ్. ఇద్దరకి దక్షిణ బాగా ఘనంగా ముట్ట చెప్పారు ఎస్. పి. గారు. ఇద్దరూ భోంచేసి ఏనుగులు పెట్టి తొక్కించినా లేవనంత నిద్రలోకి జారిపోయారు. నాలుగు గంటల ప్రాంతంలో ఎస్. ఏ. గారి భార్య ఇద్దర్ని లేప కాఫీ ఇచ్చింది. ఇద్దరూ ఇవతల కొచ్చి కూచున్నారు. ఎస్. పి. గారు పలకరించారు వాళ్ళని "ఎక్కువ పడుకుంటే మళ్ళీ రాత్రికి నిద్దర రాదు బాబుగారూ! అందుకనే లేపమన్నాను" అన్నారు. పొద్దున మురారి నిద్రలేపిన విధానానికి దీనికి స్పష్టంగా తేడా కనిపించింది ఆయనకి. "తల విలువ నోరు చెపుతుంది కామోసు" అనుకున్నారు శాస్త్రిగారు.

ఫోను మోగింది ఎస్. పి. గార్కికాదు ఆయన భార్యకి. ఆవిడ మాట్లాడి పెట్టేసిం తరవాత. మళ్ళీ మోగింది. ఈ తడవ ఎస్. ఏ. గార్కి అందుకుని "ఏంటయ్యా కబుర్లు అన్నారు" నేను సార్ కపర్దిని. ఇద్దరూ దొరికారు గాని, మేము కాదంటున్నారు. వాళ్ళని, అదే మి బంధువుల్ని పంపిస్తే విషయం తేలిపోతుంది. ఎస్. పి. గారు విద్విలాసంగా నవ్వారు. ఆనవ్వు భగవంతుడి నవ్వులాగా కనపడింది శాస్త్రిగార్కి. "బాబు గారు పదండి ఆ వెధవల్ని గుర్తు పడుదురుగాని" అన్నారు. ఎస్. పి. గారి కారు కదిలింది.

హలో! — గీత




ఎస్. ఎ. కారు కావాలా అన్న మురారి, కాసిం, గోవిందరావులు ఒళ్ళు నిజంగానే ఎస్. ఎ. కార్లో రావటం చూసి అనుకున్నారు. ఇహనుంచి బుద్ధిగా బతకాలని పొంగలిప్పరూ శాస్త్రిగారి ముఖం చూడగానే తెల్లబోయారు వాళ్ళని చూసి శాస్త్రిగారూ తెల్లపోయారు ఇంత తొందరగా పట్టుకోడం ఆయన కాశ్చర్యం వేసింది. "వాళ్ళేనా" అన్నారు సర్కిల్.

"అవును వాళ్ళేనండి". మా కొంపలు ముంచారు "అన్నాడు నిరంజనం". ఇహ "మిరు వెళ్ళండి స్వామి! వెళ్ళపని నెను చెపుతాను" అన్నారు సర్కిల్. ఇద్దరూ వచ్చి కారెక్కారు. ఎస్. ఎ. గారు అడిగారు వాళ్ళేనా అని అవునన్నట్టుగా తల ఊపారు శాస్త్రిగారు. ఈ ఆనందంతో వాళ్ళు టిఫెను కూడా చెయ్యలేదు ఎస్. ఎ. గారు మరిమరి చెపితే చివరకి తిన్నారు.

పొద్దున తొమ్మిదింటికి వచ్చారు కపర్దిగారు. మొత్తం ఆరువేలు తీసుకొచ్చారు. ఎస్. పి. గారు మురార్కి డిస్మిస్ ఆర్డర్ రాసారు. కాసింని మంచినీళ్ళు దొరకని చోటుకి బదిలీ చేసారు. గోవిందరావుని రెండు నెల్లు సస్పెండ్ చేసారు. గోవిందరావుని కూడా మట్టి కరిపించును. కాని, అతను, వాళ్ళకి రాత్రి భోజనం పెట్టించాడనే దయతో తెలికలో వదిలిపెట్టారు.

శాస్త్రి గారు శలవు తీసుకుంటా నన్నారు. ఎస్. ఎ గారు సగౌరవంగా వాళ్ళిద్దర్ని పోలీస్ బందో బస్తుతో ట్రెయినెక్కిచ్చారు. కారెక్కే ముందు ఇంకెప్పుడూ డబ్బుతో ప్రయాణం చెయ్యొద్దని హెచ్చరించారు. ఎస్. పి. గారూ ఎస్. ప. గారి భార్య శాస్త్రిగార్కి పాదాలకి నమస్కారం చేసారు. ఆయన సంతోషం పట్టలేక, 'నిత్య సామ్రాజ్య లక్ష్మి కటాక్ష సిద్ధిరస్తు అని దీవించారు. ఎస్. పి. గారి మనసు తృప్తితో నిండింది. □